పాత టెండర్ ఆధారంగానే ధాన్యం కొనుగోళ్లు

- రీ టెండర్ నిర్వహించని అధికారులు
- ధాన్యం ధరలు పెరుగకపోవడంతో నిరాశతో వెనుదిరిగిన రైతులు

కేసముద్రం, డిసెంబర్ 19 : ధాన్యం ధర తగ్గించారని ఆరోపిస్తూ ఈ నెల18న రైతులు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఎదుట ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. మంగళవారం మళ్లీ టెండర్ నిర్వహించి ధరలు పెరిగేలా చూస్తామని అధికారులు, పోలీసులు, మార్కెట్ చైర్‌పర్సన్ సుహాసిని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు. కాగా, మంగళవారం ఉదయం రీ టెండర్ నిర్వహించడానికి మార్కెట్ సిబ్బంది ధాన్యం రాశులకు లాట్ ఐడీలు ఇవ్వకపోవడంతో రైతులు మార్కెట్ కార్యాలయానికి చేరుకొని అధికారులకు ఫిర్యాదు చేయగా, వారు వ్యాపారులతో మాట్లాడారు. రీ టెండర్ నిర్వహిస్తే మళ్లీ రేట్లు తగ్గినట్లయితే ఇబ్బంది ఎదురవుతుందని అధికారులకు సూచించారు. దీంతో చేసేదేమీ లేక రైతులు సోమవారం నిర్వహించిన టెండర్‌కే ధాన్యాన్ని అమ్ముకున్నారు. మళ్లీ టెండర్ నిర్వహించి ధరలు పెంచుతారని భావించిన రైతులకు నిరాశే ఎదురైంది.

ధాన్యాన్ని బస్తాలలోకి ఎత్తుతున్న కూలీలు

నేడు మార్కెట్‌కు సెలవు...

వ్యాపారులు కావాలనే ధరలు తగ్గిస్తున్నారని 18వ తేదీన రైతులు ఆందోళన ఆందోళన చేయడంతో మంగళవారం జిల్లా మార్కెటింగ్ అధికారి వెంకట్‌రెడ్డి మార్కెట్‌ను సందర్శించారు. ధరలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా ధాన్యానికి కాంటాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పరిమితికి మించి ధాన్యం విక్రయానికి రావడంతో మార్కెట్‌లో ధాన్యం పేరుకుపోయిందని, బుధవారం కూడా మార్కెట్‌కు సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని తెలిపారు.

రైతులతో మాట్లాడుతున్న డీఎంవో వెంకట్‌రెడ్డి

సోమవారం మార్కెట్‌కు 43వేల బస్తాల ధాన్యం విక్రయానికి రాగా, రైతుల ఆందోళన వల్ల మంగళవారానికి వాయిదా పడింది. మంగళవారం 30వేల బస్తాలకు కాంటాలు కాగా మరో 13వేల బస్తాలకు బుధవారం కాంటాలు నిర్వహించనున్నారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత

బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ

కురవి, డిసెంబర్ 19 : మండల పరిధిలోని పెద్దతండాలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ సోదరుడు, మాజీ సర్పంచ్ గుగులోత్ కిషన్‌నాయక్ (65) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కిషన్‌నాయక్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ కోఆప్షన్ మహబూబ్ పాషా, మధుకర్‌రెడ్డి, కోటిలింగం, చేరెడ్డి భిక్షంరెడ్డి, వాంకుడోత్ వీరన్న, నున్న రమణ, గొర్ల సత్తిరెడ్డి, గడ్డం వెంకన్న, రాంబాబు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌ను ఎమ్మెల్సీ రవీందర్‌రావు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ పరామర్శించారు.

నేడు మహబూబాబాద్ మండల సభ

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 19 : మండల ప్రజాపరిషత్ సర్వ సభ్య సమావేశం బుధవారం ఎంపీపీ భూక్యా మౌనిక అధ్యక్షతన ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కేసముద్రం, డిసెంబర్ 19: జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకులాల ప్రిన్సిపాల్ భాగ్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, నేటి నుంచి జనవరి 6వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలనారు.

బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు

చిన్నగూడూరు, డిసెంబర్19 : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మంగళవారం సాయంత్రం చిన్నగూడూరు మండల కేంద్రంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఉగ్గంపల్లి శివారు మాలోత్ తండాకు చెందిన మాలోత్ భిక్షపతి చిన్నగూడూరు నుంచి ఉగ్గంపల్లికి బైక్‌పై వెళ్తుండగా చిన్నగూడూరులో మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి కిందపడడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో జిల్లా కేంద్రంలోని వైద్యశాలకు తరలించారు.

జాతీయస్థాయి వాలీబాల్‌కు విద్యార్థిని శ్రుతి ఎంపిక

నర్సింహుల పేట, డిసెంబర్ 19: జయపురం గ్రామానికి చెందిన రాసమల్ల శ్రుతి జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్, రిటైర్డ్ పీఈటీ వీరారెడ్డి సోమవారం తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట్‌లో జరిగిన 76వ రాష్ట్రస్థాయి అండర్ -14 వాలీబాల్ విభాగంలో ప్రతిభ కనబర్చిన శ్రుతి ఈనెల 22న ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం తరపున ఆడనున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్రయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గోల్కొండ నవత**, W/o : **వెంకన్న**, **వయస్సు** : 40 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : మరిపెడ, మండలం : మరిపెడ, జిల్లా : మహబూబాబాద్ గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్రయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : మున్సిపాలిటి మరిపెడ, మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా మహబూబాబాద్, జిల్లా పరిషత్తు, జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ వారి అధికార పరిధిలో గల మరిపెడ రెవిన్యూ సర్వే నెం. 503/ఉ మింజుచులే ఖాళీ స్థల విస్తీర్ణం : 135-00 చ॥గ॥లు, సమము : 112-85 చ॥మీ॥లు, సదరు ఖాళీ స్థలంలో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు (సమీప డోర్ నెం. 6-5), **డాక్యుమెంట్ నెం. 135/2023** గల ఆస్తినకు సరిహద్దులు : **తూర్పు:** ఇస్లావత్ మంగ్యా గారి ఖాళీ స్థలం, **పడమర** : షేక్ సాయబు హుస్సేన్ గారి ఖాళీ స్థలం, **ఉత్తరం** : మార్తినేని నాగేశ్వరరావు గారి ఖాళీ స్థలం, **దక్షిణం** : 25'-00'' వెడల్పు గల రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

కేసముద్రం, డిసెంబర్19: మహబూబాబాద్‌లోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 23న నిర్వహించనున్న జాతీయ రైతు దినోత్సవానికి రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు గ్రహీత జైపాల్‌రెడ్డి, ఏబీఎస్ ఫౌండేషన్ సభ్యులు గోపీమాధవ్, పెండెం వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ రంగం నుంచి దేశ ప్రధానిగా ఎన్నికైన ఏకైక వ్యక్తి చరణ్ సింగ్ అని, ఆయన జయంతి సందర్భంగా నిర్వహించనున్న రైతు దినోత్సవంలో ప్రతిభ కనబర్చిన రైతులకు సన్మానం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గో ఆధారిత పంటలు పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఇనుగుర్తి, డిసెంబర్19 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బీ భాగ్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు వచ్చే నెల 6 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు 2013 సెప్టెంబర్ ఒకటి నుంచి 2015 ఆగస్టు 31 మధ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2011 సెప్టెంబర్ ఒకటి నుంచి 2015 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలన్నారు. ప్రవేశ పరీక్ష వచ్చే ఫిబ్రవరి 11న ఉదయం 11గంటలకు ఉంటుందన్నారు. పూర్తి వివరాలను TGCET. CGG. GOV.INలో చూడాలని కోరారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అరుణ

జిల్లా స్థాయి పోటీలకు కురవి విద్యార్థుల ఎంపిక

కురవి, డిసెంబర్ 19: కురవి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు నేరడ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అరుణ మంగళవారం తెలిపారు. అండర్-17 విభాగంలో సూర్యాప్రకాశ్, హతీరామ్, ఝాన్సీరాణి, అండర్-14 విభాగంలో చరణ్ ఎంపికైనట్లు తెలిపారు. పీడీ సురేశ్, విద్యార్థులను అభినందించారు.

వినయ్ కుటుంబానికి పరామర్శ

గార్ల, డిసెంబర్ 19: ఎర్రమట్టి తండాలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన నిరుద్యోగి భూక్యా వినయ్ (23) కుటుంబాన్ని మంగళవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ పరామర్శించారు. మృతుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, గుండా వెంకటరెడ్డి, వేటవేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ అమర్‌చంద్, నాయకుడు పానుగంటి రాధాకృష్ణ, హరి ఉన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

నర్సింహులపేట, డిసెంబర్ 19: బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధ్యాయులు సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 6 నుంచి 14ఏళ్ల లోపు వారిని బడిలో చేర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రజిత, గౌస్, సీఆర్పీ శేషుకుమార్, రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్

మృతుడి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

- రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

డోర్నకల్, డిసెంబర్ 19: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రమట్టి తండాలో ఈ నెల 15న ప్రభుత్వ ఉద్యోగం రాలేదని మనస్తాపంతో భూక్యా వినయ్ (23) బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఎర్రమట్టి తండాకు వచ్చి వినయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వినయ్ తల్లి భూక్యా కల్పన, తమ్ముడు ఆకాశ్‌ను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మృతుడి కుటుంబానికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి ఉపాధి కల్పించాలని కోరారు. బీఎస్పీ నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, నాయకులు వెంకన్న, విజయ్ కాంత్, శ్రీనివాస్, కాంతారావు, సత్యనారాయణ, పరశురాములు, రమేశ్, సురేశ్, పాల్గొన్నారు.

వార్డు సభ్యులకు గౌరవవేతనం ఇవ్వాలి

తొర్రూరు, డిసెంబర్ 19: వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలని మాటేడు గ్రామానికి చెందిన మూడో వార్డు సభ్యుడు మహంకాళి అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ.. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎమ్మెల్యేలకు గౌరవ వేతనం చెల్లించి, వార్డు సభ్యులను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. తాము కూడా ప్రజలతో ఎన్ను కోబడ్డ వారమేనని గుర్తు చేశారు. వార్డు సభ్యులకు కూడా గౌరవ వేతనం ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా ఖమ్మం జిల్లా, ఖమ్మం మండలం, నిజాంపేట్ కాపురస్తుగు శ్రీ గంట ముత్తయ్య, తండ్రి: రంగయ్య, నివాసం: గ్రామము నిజాంపేట్, మండలం ఖమ్మం, జిల్లా ఖమ్మం వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచి వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 4947/2023, తేది: 24-04-2023 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, మొగిలిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెం. 243/2/1/2/1/1/1, విస్తీర్ణం: 596.53 చ.గ.లు సమము 498.75 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: Open place of Donor, పడమర: Open place of Donor, ఉత్తరం: Others Land, దక్షిణం: Mhbd to KHMM R&B Road.

తేది. 19-12-2023
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ గ్రామ కాపురస్తులు శ్రీ జినక నాగమణి, భర్త: ముత్తయ్య, నివాసం: గ్రామము మహబూబాబాద్, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచి వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ సెటిల్‌మెంట్ దస్తావేజు నెం. 3714/2018, తేది: 10-05-2018 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఇ.నెం. 1-6-80కు సంబంధించిన గృహ విస్తీర్ణం: 212.00 చ.గ.లు సమము 177.25 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: డి. భద్రమ్మ మరియు ఇతరుల గృహము, పడమర: ఇతరుల స్థలము, ఉత్తరం: పి.డబ్ల్యు.డి రోడ్డు, దక్షిణం: మునిసిపల్ రోడ్డు.

తేది. 19-12-2023
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

పేదల సమస్యలను పరిష్కరిస్తాం..

మహబూబాబాద్ రూరల్:ఎమ్మెల్యే మురళీనాయక్‌ను సన్మానిస్తున్న నాయకులు

- ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 19 : నియోజకవర్గంలోని పేదల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పెరుమాండ్ల జగన్నాథం భవనంలో సీపీఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మురళీనాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సాదుల శ్రీనివాస్, సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, రాజన్న, సీతారాం, ప్రమీల, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గ్యారెంటీలనూ అమలు చేస్తాం

నెల్లికుదురు, డిసెంబర్ 19: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మంగళవారం నెల్లికుదురు మండల కేంద్రంలో నిర్వహించిన విజయోత్సవసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. ప్రతి కార్యకర్తనూ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయిని సత్యపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎదల్ల యాదవరెడ్డి, ప్రభాకర్, పట్నం నాగరాజు, బైరు అశోక్, జల్లె వెంకటేశ్, శ్రీపాల్ రెడ్డి ఉన్నారు. కాగా, ఎమ్మెల్యే విజయోత్సవ సభకు వస్తుండగా శ్రీ రామగిరి గ్రామం బైక్ అదుపుతప్పి ఓ యువకుడు కింద పడిపోయాడు. గమనించిన ఎమ్మెల్యే గాయపడిన యువకుడికి సీపీఆర్ చేసి, చికిత్స కోసం వెంటనే మహబూబాబాద్ తరలించారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 19 : ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని కలెక్టర్ శశాంక అఖిల పక్ష పార్టీల ప్రతినిధులను కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం నుంచి నూతన ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని, జనవరి 6 నుంచి 22 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. జనవరి 6న ముసాయిదా ఓటర్ల జాబితా, ఫిబ్రవరి 8న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామన్నారు. బీఎల్‌వోలు, సూపర్ వైజర్లకు ఓటర్ల జాబితా రూపకల్పన, నమోదుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మృతుల తొలగింపునకు ఆయా పార్టీ ప్రతినిధులు సహకరించాలన్నారు. అదేవిధంగా డబుల్ ఓటర్ల తొలగింపునకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో పట్టణ ప్రాంతాల్లో 60శాతం కూడా పోలింగ్ నమోదు కాలేదని, వారిని చైతన్యవంతం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అఖిల పక్ష పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Male Councillor for our overseas consultancy (Experience Candidate will be preferred with attractive Salary). Cont: 8106349938, 9849248509.
NTW-321593

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

BUSINESS OFFER

★ఉ: 6 గం.ల నుండి మ: 12 గం.ల వరకు బైక్ ద్వారా గ్రామాల్లో తిరిగి శ్రీ విజయలక్ష్మి వెజ్ & నాన్ వెజ్ పచ్చళ్ళు అమ్మటం ద్వారా నెలకు 30 వేలు ఆపైన ఆదాయం వస్తుంది. బైక్ తప్పనిసరి. సంప్ర: 8143909459.
NTW-322883

CHANGE OF NAME

I, **MUJJIGA ARUNA** (New Name), previously called **MUGGIGA ARUNA** (Old Name), and R/o. H.No. 24-2-247, Shastri Nagar, Darga Kazipet, Kazipet Mandal, Hanumakonda District -506004, T.S., India. and solemnly declare. both are same.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కార్మికుల హక్కులను కాపాడాలి

డోర్నకల్, డిసెంబర్ 19 : కార్మికుల సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు కోరారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో సైదులు అధ్యక్షతన సీఐటీయూ మండలస్థాయి సమావేశం నిర్వహించగా రాజు పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కులు కాపాడుతారనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ గెలిపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి కుంట నాగన్న, మండల కార్యదర్శి దాసరి మల్లేశం, కే సంధ్యాకుమారి, భద్రమ్మ, రాము, మల్లేశం పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం : ఎన్డీ

బయ్యారం, డిసెంబర్ 19 : ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. బయ్యారం, గార్ల మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం గడం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, నాయకులు జడ సత్యనారాయణ, పద్మ, సబ్ డివిజన్ కార్యదర్శి మురళీకృష్ణ, నాయకులు నాగేశ్వరరావు, వీరభద్రం, నర్సింహ, కోటమ్మ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు..

పెద్దవంగర, డిసెంబర్19 : ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తేనే సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వీ రామచంద్రయ్యశర్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసిన ఏ విజయ్‌కుమార్ గెజిటెడ్ ఉపాధ్యాయుడిగా పదోన్నతి పొంది, చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పెద్ద వంగరలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు సదయ్య, సువర్ణ, వెంకన్న, షౌకత్‌అలీ, కరుణ, యాకన్న, విజయ్, రంజత్, గౌరీశంకర్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విన